నవతెలంగాణ
1
నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం | సెప్టెంబర్ 08, 2023 | www.navatelangana.com

ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే.. రోడ్డు ప్రమాదాల నివారణ

నవతెలంగాణ-బాల్కొండ

ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని పోలీసులు తెలిపారు. సీపీ ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై గురువారం బాల్కొండ మండల కేంద్రంలో, కిసాన్ నగర్ గ్రామంలో వాహనదారులకు డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమాలు తెలిపారు. 'వాహనదారులు సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపొద్దు. ఆటోలకు క్యూఆర్ కోడ్ కచ్చితంగా అతికించి ఉండాలి, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దు. రాంగ్ రూట్లో ప్రయాణించొద్దు. అతి వేగంగా వాహనాలను నడపొద్ద'ని తెలిపారు. బైక్ నడుపుతున్న సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారు డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ బండి నడపరాదని వివరించారు. అత్యవసరసమయంలో డయల్ 100ను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కళా బృందం కానిస్టేబుల్ విక్రమ్, బాషా, శ్రీను, శేఖర్, వాహనదారులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి


మాట్లాడుతున్న ఎస్ఐ గణేశ్

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గురువారం ఎస్ ఐ గణేష్ పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ గణేష్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అల్లర్లు చేసుకోకుండా అందరూ బాధ్యతగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో వివిధ పార్టీ నాయకులు,పట్టణ గణేష్ మండలి సభ్యులు పాల్గొన్నారు.

ధరలను నియంత్రించలేని
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దెదించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు పిలుపు
- పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు 'ఆకలిహారం'తో నిరసన

నవతెలంగాణ-కంఠేశ్వర్


'ఆకలిహారం' చేపట్టి నినాదాలు చేస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

ధరలను నియంత్రించలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా నిజామాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో అధిక ధరలను నియంత్రించాలని, ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి ప్రదర్శన నిర్వహించి ఎన్టీఆర్ చౌరస్తాలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ 'ఆకలి హారం' కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గడిచిన తొమ్మిది ఏళ్లలో పదుల సంఖ్యలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి నిత్యవసర వస్తువులపై కూడా భారం వేసే విధానాలకు పాల్పడడం వల్ల సామాన్య మధ్యతరగతి ప్రజలు నిత్యావసర వస్తువులను కూడా కొనుగోలు చేసుకోలేని స్థితిలోకి నెట్టివేయబడ్డారని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణకు సమగ్రమైన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ధరలను నియంత్రించలేని ప్రజా సమస్యలు పట్టని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, మల్యాల గోవర్ధన్, నగర కార్యదర్శి పెద్ది సూరి, నగర కమిటీ సభ్యులు కటారి రాములు,పి మహేష్, ధ్యారంగులా కృష్ణ, నల్వాల నరసయ్య , మునీర్ అహ్మద్, తదితరు లు పాల్గొన్నారు.


ర్యాలీ చేపట్టిన నాయకులు



చికిత్స పొందుతున్న బాలుడు

డెంగ్యూ పంజా

బిచ్కుంద మండలంలో రోజురోజుకూ పెరుగుతున్న కేసులు

- డెంగ్యూ బారిన పడుతున్న ప్రజలు
- ప్రయివేటు ఆస్పత్రుల్లో చికిత్స
- అపశుభ్రంగా గ్రామాలు.. పెరుగుతున్న దోమల బెడద
- నినాదాలకే పరిమితమైన ఫ్రై డే.. డ్రై డే

నవతెలంగాణ-బిచ్కుంద

అసలే వర్షాకాలం.. వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్న సీజన్. ఈ సమయంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాల్సి ఉండగా.. అందుకు విరుద్ధంగా ఉండటంతో గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోతుండటంతో పల్లెలు దోమలకు ఆవాసంగా మారుతున్నాయి. దీంతో రోగాలు విజృంభిస్తున్నాయి. గ్రామాల్లో డెంగ్యూ కేసులు ప్రబలుతున్నాయి. అయినా వైద్యశాఖాధికారులు, ప్రజాప్రతినిధులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మండలం వ్యాప్తంగా పలువురికి డెంగ్యూ నిర్ధారణ కాగా.. ప్రయివేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

వర్షాకాలం వచ్చిందంటే చాలు విష జ్వరాల విజృంభణ మొదలవుతుంది. ప్రస్తుతం విష జ్వరాలకు తోడు డెంగ్యూ కేసులు పెరగడంతో ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి చికిత్సలు పొందుతున్నారు. విషజ్వరాలు, డెంగ్యూతో బాధితులు ప్రయివేటు ఆస్పత్రులకు వెళ్లి లక్షలు వెచ్చించి వైద్యం చేయించుకుంటున్నారు. గ్రామాలలో పారిశుధ్యం అస్తవ్యస్తం కావడం అందులో దోమలు తయారై దోమలు ప్రజలకు కుట్టడం వలన మలేరియా, ఫైలేరియా, విష జ్వరాల బారిన పడుతూ డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయి.

డెంగ్యూ జ్వరం బ్రేక్ బోన్ ఫీవర్ అని కూడా పిలుస్తారు. ఇది డెంగ్యూ వైరస్ వల్ల కలిగే ఫీవర్ వల్ల సంక్రమించే వ్యాధి. జ్వరం, కీళ్ల నొప్పులు కండరాల నొప్పులు తలనొప్పి చర్మంపై దద్దుర్లు ఎక్కువ కేసుల్లో తీవ్ర జ్వరంతో బాధపడతారు. బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన శ్రీనిజ, సాయి విశ్వాస్, గోపన్ పల్లి గ్రామానికి చెందిన అశ్విని గత పది రోజుల క్రితం తీవ్ర జ్వరంతో బాధపడుతూ బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రికిలో చికిత్స పొందారు. జ్వరం తగ్గకపోగా తీవ్రం కావడంతో కుటుంబ సభ్యులు నిజామాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో జ్వర పిడుతులను చేర్చి చికిత్సలు నిర్వహించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో రక్తపరీక్షలు నిర్వహించగా బాధితులు డెంగ్యూ బారిన పడినట్లు అక్కడ వైద్యులు నిర్ధారించి వెంటనే చికిత్సలు మొదలుపెట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు రోజులు చికిత్సలు నిర్వహించినా తగ్గలేదని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు మొదలుపెట్టిన నాటి నుండి ప్రస్తుతం కోలుకుంటున్నారని వారి కుటుంబీకులు తెలిపారు.

వేలల్లో ఆస్పత్రి బిల్లు భారంగా మారిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రికి రోజు 10 నుండి 15 వరకు విష జ్వరాలు సోకిన బాధితులు వస్తున్నారని వారికి మందులు అందజేసి చికిత్సలు అందించామని వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఫార్మసిస్ట్ తెలిపారు.

ప్రైవేట్ ఆస్పత్రిలో వేలల్లో ఖర్చు

జ్వరం వచ్చిందని రోగులు ప్రైవేటు ఆస్పత్రులకు వెళితే వేలాది రూపాయలు సమర్పించుకోవాల్సి వస్తోంది. అక్కడ వైద్యులు రక్త పరీక్షలు అంటూ రిపోర్ట్‌లో రక్త కణాల సంఖ్య తగ్గితే వెంటనే వారు డెంగీ, మలేరియా, టైఫాయిడ్, స్వైన్‌ఫ్లూ జ్వరం సోకిందని రకరకాల మందులు రాసిస్తున్నారు. జ్వరం వచ్చిందంటే ఆసుపత్రుల నుంచి ఇంటికి వెళ్లాలంటే వేలల్లో ఖర్చు చేయాల్సి వస్తోందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పేరుకుపోయిన మురుగే ముంచుతోంది

గ్రామాల్లో మురుగు పేరుకుపోవడంతోనే దోమలు పెరిగి డెంగ్యూ ప్రబలుతోంది. ఉన్నత అధికారులు ఎంత ఆదేశించినప్పటికీ గ్రామ స్థాయిలో పారిశుద్యం పనులు మాత్రం అంతంత మాత్రమే ఉన్నాయని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాణాలు పోయే వరకూ పట్టించుకోని అధికారులు ప్రాణాలు పోయాకా హడావిడిగా స్పందిస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

శానిటేషన్ చేపట్టాలి

కనీసం వారానికి ఒక సారైనా శానిటేషన్ చేపట్టాలి. దోమల మందులను వీధులలో, డ్రైనేజీ కాలువలు, మురికి కుంటల్లో పిచికారి చేయాలి. అప్పుడే దోమల వల్ల వచ్చే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయి. గ్రామపంచాయతీ అధికారులు పాలకులు దోమల నివారణకు చర్యలు చేపట్టకపోవడం వల్లనే ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు.

పందుల బెడద ఎక్కువ

గ్రామాల్లో పందుల బెడద తీవ్రంగా ఉంది. అధికారులు పట్టించుకో కపోవడం దారుణం. పందుల బెడద గురించి గతంలో ఉన్నతాధికారులకు, పంచాయతీ అధికారులకు ప్రజలు విన్నవించినా నామమాత్రపు చర్యలు చేపట్టి తర్వాత పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.

నామ మాత్రంగా ఫ్రైడే డ్రైడే

అన్ని ప్రాంతాల్లో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని వైద్య, ఆరోగ్య శాఖ నుంచి ఆదేశాలు ఉన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో సిబ్బందికి పని ఒత్తిడి ఎక్కువ కావడంతో ఆ కార్యక్రమం నామమాత్రంగా నడుస్తోంది. ఇళ్లలో దోమల లార్వాలకు ఆవాసంగా ఉండే ప్రాంతాలను గుర్తించడం, ఎరిత్రోమ్ పిచికారీ చేయించడం జరగాల్సి ఉండగా డెంగీ కేసులు నమోదయిన ప్రాంతాల్లో మాత్రమే సిబ్బంది అప్రమత్తమై ఆ దిశగా చర్యలు చేపడుతున్నారు.

పదిరోజులు ఆస్పత్రిలోనే ఉన్నాం

విశ్వనాథ్ (గోపన్ పల్లి గ్రామం)



నా కూతురు అశ్విని 14 సంవత్సరాలు. గత పది రోజుల క్రితం తీవ్ర జ్వరం రావడంతో బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకున్నా తగ్గకపోవడంతో నిజామాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో రక్త పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ నిర్ధారణ కావడంతో పది రోజులు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నాము. గ్రామంలో అపశుభ్రంగా ఉండడం అందులో దోమలు తయారై ప్రజలు డెంగ్యూ బారిన పడుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకోవడం వల్ల వేలల్లో డబ్బులు ఖర్చు అయ్యాయి.

అప్రమత్తం చేస్తున్నాం

లక్ష్మణ్ సింగ్. డీఎంఅండ్‌హెచ్‌వో. కామారెడ్డి

డెంగ్యూపై అప్రమత్తంగా ఉన్నాం. అందరినీ అప్రమత్తం చేస్తున్నాం. మలేరియా సిబ్బందిని, సబ్ రూట్ అధికారులను అప్రమత్తం చేసి శిబిరాలు నిర్వహిస్తున్నాం. ఫీవర్ సర్వే కూడా చేపడుతున్నాం. నీరు నిల్వ లేకుండా చూడాలని, డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో ఎరిత్రోమ్‌ను పిచికారీ చేయిస్తాం.



ఎన్నికల వేళ.. పసుపు బోర్డు పేరుతో కొత్త నాటకాలు

- పసుపు బోర్డు, పసుపు శుద్ధి కర్మాగారంపై కేంద్ర ప్రభుత్వం జీవో జారీ చేయాలి
- రైతు ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్

నవతెలంగాణ-ఆర్మూర్

కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు పసుపు శుద్ధి కర్మాగారం పై రాతపూర్వక జీవో ఇవ్వాలని రైతు ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని కుమార్‌నారాయణ భవన్‌లో డివిజన్ రైతు జేఏసీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వి. ప్రభాకర్.. యాదగౌడ్.. మంథని గంగారాం.. మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తాను ఎన్నిక కాగానే ఐదవ రోజే పసుపుబోర్డు శంకుస్థాపన చేపిస్తానని 100 రూపాయల స్టాంప్ పేపర్ పై రాతపూర్వక హామీ కాకుండా, నాటి హెూం మంత్రి రాజ్నాథ్ సింగ్ చేత బహిరంగ సభలో వాగ్దానం చేయించారని, ఎన్నికై ఐదు రోజుల తర్వాత.. బోర్డు ఇవ్వడం సాధ్యం కాదని మాట మార్చి అనేక ప్రకటనలు ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ దగ్గర పడుతున్న సమయంలో ఎంపీ అరవింద్.. మరో నాటకానికి తెర లేపుతున్నట్లుగా రైతుల చెవిలో తిరిగి పువ్వు పెడుతున్నట్లుగా తాము భావిస్తున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు.. పసుపు శుద్ధి కర్మాగారం ఇస్తున్నట్లుగా రాతపూర్వక జీవో ఇచ్చిన రోజు మాత్రమే నమ్ముతామని.. జీవో లేకుండా శిలాఫలకాలు వేసినా మోసమేనని జగిత్యాల రైతులకు తెలిసిన అంశమేనని అన్నారు.

బి. దేవారం, సుర్బిర్యాల లింగారెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా పత్రికల్లో చూసి ఆనంద పడ్డామని కానీ ఇది ఆచరణ యోగ్యం కాదని గతంలో ఇదే ఎంపీ అరవింద్ చెప్పి బోర్డు వల్ల ప్రయోజనం లేదని సుగంధ ద్రవ్యాల కార్యాలయం ద్వారా రైతులకు మేలు చేరుస్తుందని రైతులని నమ్మ పలికారని, ఈరోజు పసుపు బోర్డు నిర్ణయం చరిత్రత్మకమని రైతులకు మేలు చేస్తుందని అరవింద్ మాట్లాడడంలో రెండు నాలుకల ధోరణి ఉందని ఎద్దేవా చేశారు. రైతు పండించిన రోజు ధర తగ్గుతుంది... రైతు చేతు నుండి వ్యాపారి చేతులకి పసుపు వెళ్లిన మరుసటి రోజే ధర విపరీతంగా పెరుగుతుందని అనడానికి 5000 నుంచి 15 వేల వరకు పెరగడాన్ని ఉదాహరణగా చెప్పారు.. రైతు ను ముంచడానికి దళారీ వ్యాపారులు.. అధికారంలో ఉన్న రాజకీయ నాయకులు సిండికేట్ అవతారం ఎత్తడంతోనే రైతులు ఆర్థికంగా చితికి పోతున్నారని ఆత్మహత్యలను ఆశ్రయిస్తున్నారని దీనికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానలేనని ఆవేదన వ్యక్తం చేశారు. పసుపునకు క్వింటాలుకు 15000 రూపాయలు ఎంఎస్పి ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవారం, పి ట్లా గంగారం తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ-సదాశివనగర్


సాయిలు (ఫైల్)

మండలంలోని తుక్కోజి వాడి గ్రామానికి చెందిన శిలారి సాయిలు (50) అనే వ్యక్తి కనిపించడం లేదంటు గురువారం పోలీసు స్టేషన్ లో పిర్యాదు వచ్చి నట్లు ఎస్సై యస్. రాజు తెలిపారు. గ్రామానికి చెందిన శిలిరీ సెప్టెంబరు 1న ఇంట్లో తన పర్స్ సెల్ ఫోన్ ఇంట్లో పెట్టి ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లి పోయాడు. గతంలో కూడా ఇలా ఇంటి నుండి వెళ్లి పోయి 4, 5 రోజుల తర్వాత తిరిగి ఇంటికి వచ్చారు. అలగే తిరిగి వస్తాడని ఎదురు చూసి గురువారం పోలీసు స్టేషన్‌లో ఆయన భార్య ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అవినీతికి నిదర్శనం

- ఇండ్లు నీటిపాలు.. ప్రజలు రోడ్డుపాలు
- మాజీ మంత్రి షబ్బీర్ అలీ ధ్వజం

నవతెలంగాణ-భిక్కనూర్


మోకాలు లోతు నీటిలో మునిగిన ఇండ్లను పరిశీలిస్తున్న నాయకులు

రాష్ట్రంలో కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కెసిఆర్ అవినీతికి నిదర్శనమని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. గురువారం మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లులోకి నీళ్లు చేరడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. 9 సంవత్సరాల కాలంలో కెసిఆర్ పాలనలో అవినీతి అక్రమాలు తప్ప ఎక్కడ అభివృద్ధి జరగలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నీళ్లపాలు, ఇండ్ల కోసం ఆశతో ఎదురుచూసిన ప్రజల జీవితాలు రోడ్డుపాలు అయ్యాయని అన్నారు. ప్రగతి భవన్, సెక్రటేరియట్, ఫామ్హౌస్ నిర్మించుకోవడానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలు జీవించడానికి నాసిరకంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు, చెరువులో స్మశాన వాటికలు, గుంతల రోడ్డులు నిర్మించడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ఇండ్లు లేని వారిని గుర్తించి నాణ్యమైన ఇందిరమ్మ ఇండ్లను కట్టించడం జరిగిందని గుర్తు చేశారు. కెసిఆర్ రాష్ట్రంలో చేపడుతున్న అవినీతి, అక్రమాలు, దోపిడిని ప్రజలు గమనిస్తున్నారని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డిలో కెసిఆర్ ను, బిఆర్ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు భూస్థాపితం చేయడం ఖాయమని హెచ్చరించారు. బిఆర్ఎస్ పాలనలో బిఆర్ఎస్ నాయకులు మాత్రమే అభివృద్ధి చెందారని, నిరుపేద కుటుంబాలు మరింత దినస్థితికి దిగజారిపోయాయన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయలు, 500 కే గ్యాస్ సిలిండర్, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఇతర సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, కంచర్ల ఎంపీటీసీ మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంత్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు లింబాద్రి, సుధాకర్ రెడ్డి, రమేష్ రెడ్డి, సాజిత్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లర్‌గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతి

- పుట్టిన రోజు నాడే విషాదం
- భవన నిర్మాణం కోసం గుంతలు తవ్వి వదిలేసిన వీడీసీ

నవతెలంగాణ-బాల్కొండ


మెట్టు నాస్తిక్(ఫైల్)

అప్పటి వరకు బుడిబుడి అడుగులతో అలరించిన చిన్నారులు.. ప్రమాదవశాత్తు పిల్లర్ కోసం తీసిన గుంతలో పడి విగతజీవులుగా మారి కన్నవారికి కంఠశోకం మిగిల్చారు. ఇంటి నిర్మాణం కోసం తీసిన గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడిన ఘటన నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం ఇత్వార్‌పేట్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఇంటి నుండి ఆడుకోవడానికి వెళ్లిన నిశాంత్ చరణ్ (4), మెట్టు నాస్తిక్ (5) ప్రమాదవశాత్తు ఇంటి నిర్మాణం కోసం తీసిన పిల్లర్ గుంతలో పడ్డారు.

వివరాలు మెయిన్‌లో..


చిన్నారుల మృతదేహాల వద్ద రోధిస్తున్న చిన్నారులు


ప్రమాదానికి కారణమైన గుంత

నిండుకుండలా మంజీరా

నవతెలంగాణ-కోటగిరి



కోటగిరి ఉమ్మడి మండలంలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి, పోతంగల్ గ్రామ సమీపంలో మంజీరా నది నిండుకుండలా ప్రవహించడంతో పర్యాటకులు చూసి పరవశించి పోతున్నారు. మంజీరా పరివాహక ప్రాంతంలోని గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ప్రభాకర్ పేర్కొన్నారు.

మురిపించిన చిన్నికృష్ణులు

నవతెలంగాణ-బోధన్

శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని గురువారం బోధన్, సాలూరు మండలాల్లోని గ్రామాలలో కృష్ణుడి జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. సాలూర మండల కేంద్రంలోని సోమేశ్వర ఆలయం వద్ద అన్నదానం చేశారు. చిన్నారులను శ్రీకృష్ణుడిగా అలంకరించి వేడుకలు నిర్వహించారు.



బోధన్‌లో కృష్ణుడిగా చిన్నారి



నిజామాబాద్‌లో గోపిక, కృష్ణుడుగా చిన్నారులు

సమస్యలు పరిష్కరించాలని వినతి



డిమాండ్ పత్రాన్ని అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

నవతెలంగాణ - ముప్కాల్

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వనజ రాణికి అంగన్ వాడి టీచర్లు డిమాండ్లతో కూడిన పత్రాన్ని అందజేశారు. ఆగస్టు 25న మంత్రి సత్యవతి రాథోడ్ ఇచ్చిన హామీలు, అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలకు భిన్నంగా ఉందని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగన్ వాడి టీచర్లకు రూ.1లక్ష, హెల్పర్లకు, మినీ అంగన్ వాడి టీచర్లకు రూ.50 వేలు ఇస్తామని ప్రకటించిందని తెలిపారు. ప్రస్తుతం ఇచ్చిన హామీలకు వ్యతిరేకంగా అతి తక్కువకు బెనిఫిట్స్‌ను మార్చడం, జీతభత్యాలపై ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు వసంత, అమినా బేగం, వాణి, వరలక్ష్మీ జ్యోతి తదితరులు ఉన్నారు..

బీసీల పార్టీ అంటేనే బహుజన సమాజ్ పార్టీ

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్బగోని అశోక్ గౌడ్



మాట్లాడుతున్న అశోక్‌గౌడ్

నవతెలంగాణ-బాల్కొండ

బీసీలను గుర్తించిన ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని, అందువలన బడుగు బలహీన వర్గాల కోసం బీఎస్పీ పార్టీలో చేరినట్లు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అబ్బ గోని అశోక్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు బీఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ఇంకా ఏ ఇతర పార్టీ లు ప్రకటించని విధంగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 70 సీట్లను ప్రకటించటమనేది గొప్ప విషయమని అన్నారు. అబ్బగోని అశోక్ గౌడ్ తెలియజేశారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంకా బీసీల కోసం అనేక ఉద్యమాలు చేపడతామని తెలిపారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘాన్ని విడిచిపోయే ప్రసక్తే లేదని అబ్బ గోని అశోక్ గౌడ్ తెలియజేశారు. కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం బాల్కొండ నియోజకవర్గ అధ్యక్షులు దాసరి మూర్తి, బాల్కొండ నియోజకవర్గం ఉపాధ్యక్షులు జెట్టి జనార్ధన్, బాల్కొండ నియోజకవర్గం బీసీ నాయకులు సూరీనీడ దశరథ్ తదితరులు బిసి నాయకులు పాల్గొన్నారు.

రైతు బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-ఏర్గట్ల



రైతుబీమా చెక్కు అందజేస్తున్న మంత్రి

దోంచం ద గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి బుచ్చారెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయన భార్య పెద్దిరెడ్డి లక్ష్మికి 5 లక్షల రూపాయల రైతు బీమా చెక్కును గురువారం అందించారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో రోధించిన లక్ష్మిని మంత్రి ఓదార్చారు.కన్నీరు పెట్టవద్దని తాను అండగా ఉంటానని ఆమెకు భరోసానిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం, ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, సర్పంచ్ గద్దె రాధ గంగారాం, ఉపసర్పంచ్ సోమిరెడ్డి శ్రీనివాస్, తాళ్ళ రాంపూర్ పీఏసీఎస్ చైర్మన్ పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నాగిరెడ్డి రాజేంధర్, ఏఓ అబ్దుల్ మాలిక్ పాల్గొన్నారు.

చాట్ల శ్రీహితను అభినందించిన మంత్రి

నవతెలంగాణ - ముప్కాల్



శ్రీహితను అభినందిస్తున్న మంత్రి

బాల్కొండ ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ, ప్రస్తుత వేంపల్లి ప్రాథమిక సహకార సంఘం ఛైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులైన జక్క రాజేశ్వర్ మనుమరాలు చాట్ల శ్రీహిత నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సిట్ సాధించింది. ఈ సందర్భంగా శ్రీహితను తన నివాసంలో రాష్ట్ర మంత్రివర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి అభినందించారు..

ఎస్సీ వర్గీకరణకోసం నిర్వహించే దీక్షలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బోధన్

పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్కరణ బిల్లును ప్రవేశపెట్టి ఎస్సీ వర్కరణ చేపట్టాలని కోరుతూ ఈనెల 18 నుండి 22వ తేదీ వరకు నిర్వహించే రిలే దీక్షల్లో వికలాంగులు పాల్గొని విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎస్సీ వర్గీకరణ కోసమే కాకుండా, సమాజంలోని పౌరుల హక్కుల సాధనకు పోరాడుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా వికలాంగుల సంక్షేమం కోసం ముందుండి ఉద్యమించిందని, ఎస్సీ వర్గీకరణ సాధనలో వికలాంగులు పాల్గొనాలని కోరారు.

భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో..

కాంగ్రెస్ జెండా ఎగరాలి

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

నవతెలంగాణ-విలేకరులు

కమ్మర్‌పల్లి:భారత్ జోడోయాత్ర స్ఫూర్తితో నిజామాబాద్ జిల్లాలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జెండా ఎగరేద్దామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కన్యా కుమారి నుండి కాశ్మీర్ వరకు నిర్వహించిన భారత్ జోడో పాదయాత్ర ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం మండల అధ్యక్షుడు సుంకట రవి ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మానాల మోహన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, అవినీతి అక్రమాలను, కుట్రలను ప్రజలకు తెలియజేసే విధంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గడపగడపకు తీసుకువెళ్లాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అభివృద్ధిపై ప్రజల దృష్టిని మరల్చడానికి దేశంలో కులాల మధ్య, మతాల మధ్య అంతరాలు, అలజడులు సృష్టించి విద్వేషాన్ని నింపారని విమర్శించారు. దానికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ఐకమత్యాన్ని చాటాలనే దృఢ సంకల్పంతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో పాదయాత్ర నిర్వహించారన్నారు. భారత్ జోడో పాదయాత్ర ద్వారా ప్రజలకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న విద్వేశపూరితమైన కుట్రలను తెలియజేస్తూ, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ యొక్క ఆవశ్యకతను వివరించారన్నారు. అలాంటి భారత్ జోడోయాత్ర ప్రారంభమై నేటికి ఏడాది పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలో పాదయాత్రను నిర్వహించడం జరిగిందన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా దేశంలో మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజల మధ్యలో విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడం తప్ప దేశ ప్రజల అభివృద్ధి గురించి ఏమాత్రం ఆలోచించకపోగా తెలివి తక్కువ నిర్ణయాలతో దేశ ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. నరేంద్ర మోడీ ఎన్ని కుట్రలు చేసినా దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడాన్ని ఎవరు ఆపలేరన్నారు. ఇటు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ రెండు కలిసి రాష్ట్ర ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బిఆర్ఎస్ చేసే అవినీతి అక్రమాలకు పూర్తిస్థాయిలో సహకరిస్తుందని రెండు పార్టీలు కలిసి ప్రజాధనాన్ని దోచుకుంటూ పైకి మాత్రం రాజకీయ డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు.ఈనెల 17న హైదరాబాదులో జరిగే బహిరంగ సభలో రాష్ట్ర ప్రజలకు అనుగుణమైన, అవసరమైన అభివృద్ధి నమూనాను కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తోపాటు సిడబ్ల్యుసి ముఖ్య నాయకులు కలిసి ప్రకటిస్తారని ఆయన అన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసి కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకొచ్చే విధంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీరడి భాగ్య, జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు వేణు రాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడెం గంగ ప్రసాద్, రంగు అనిల్, మోర్తాడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాములు, మెండోర మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం రెడ్డి, ముప్కాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం రెడ్డి, వేల్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తిప్పిరెడ్డి శ్రీనివాస్, రెంజర్ల చిన్నారెడ్డి, జిల్లా మైనారిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీ, కమ్మర్పల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్,బీసీ సెల్ అధ్యక్షుడు భువనగిరి భాస్కర్ ,ఎస్సీ మండల అధ్యక్షుడు రాకేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

భీంగల్:రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్ర కు ఏడాది పూర్తి కావడంతో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొదిరే స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి, ముచ్కూర్ చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో,డిసిసి డెలికేట్ కుంట రమేష్,డిసిసి కార్యదర్శి భోజ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ నరసయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు అనంతరావు, బీసీ సెల్ అధ్యక్షులు కోరాడిరాజు,కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముసవీర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అవినాష్ పాల్గొన్నారు.

ఆర్మూర్ : పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబ గౌడ్ ఆధ్వర్యంలో భారత్ జోడో యాత్ర పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ మార చంద్రమోహన్ లు మాట్లాడుతూ... యాత్ర తర్వాత రాహుల్ గాంధీ గారి పై మరియు కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో విశ్వాసం నమ్మకం పెరిగింది అని దానికి కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రల్లో కాంగ్రెస్ పార్టీ విజయలే నిదర్శనం అని అన్నారు. రానున్న రోజుల్లో జరిగే తెలంగాణతొ పాటు ఐదు రాష్ట్రల్లో అలాగే కేంద్రంలో గెలుస్తుంది అని, త్వరలో గుజరాత్ నుండి అరుణచల్ ప్రదేశ్ వరకు రెండో విడత భారత్ జోడో యాత్ర ఉంటుంది అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు విట్టం జీవన్, చిన్నా రెడ్డి, మీర్ మాజీద్, దేగాం ప్రమోద్, జిమ్మి రవి, మందుల పోశెట్టి, బట్టు శంకర్, హబీబ్, రమణ, బాల కిషన్, మెహభూబ్, శ్రీకాంత్, పాషా, ఉస్మాన్, పెద్ద పోశెట్టి, అలీమ్,అభినవ్, దినేష్, కిషోర్, భగత్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ధర్పల్లి :మండల కేంద్రములో ఏర్పాటు చేసిన భారత్ జోడో హత్ -సే -హత్ కార్యక్రమాన్ని టిపిసిసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కాటిపల్లి నగేష్ రెడ్డి ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామాల నాయకుల, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. మండల కేంద్రంలో కొత్త బస్టాండు వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి అక్కడినుండి పాదయాత్రగా అంబేద్కర్ విగ్రహం వరకు తరలి వెళ్లారు, మధ్యలో గాంధీ విగ్రహంవద్ద నగేష్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పుడు దేశం అంధకారంలో ఉండేదని, అలాంటి దుర్భర పరిస్థితులనుండి కాపాడుకునేందుకు దేశమంతట, విద్యుత్ అందించిందని, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసిందని, విమానాయాలు తెచ్చిందని, కాంగ్రెస్ పార్టీయే,పేదలకు ఇండ్లు కట్టించింది, భూమి లేనివారికి భూమి ఇచ్చింది,ప్రాజెక్టులు కట్టించింది,గ్రామగ్రామాన రహదారులు అభివృద్ధి చేసింది,రైళ్ల వ్యవస్థను పునరుద్ధరించిందని తెలిపారు. 67 సంవత్సరాల్లో దేశాన్ని ప్రపంచ దేశాలకు పోటీ పడేలా తయారు చేసింది, చివరకు తెలంగాణ ప్రజలు అన్యాయానికి గురవుతున్న విషాన్ని గ్రహించి తెలంగాణ రాష్ట్రాన్ని అందించింది అని అన్నారు. ఇన్ని చేసిన 30 లక్షల కోట్లకూడా అప్పుచేయని కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడానికి సిగ్గుండాలని ఆగ్రహం వెళ్తం చేశారు. 9 యేండ్ల పాలనలో బీజేపీ మోడీ ప్రభుత్వం 99 లక్షల కోట్ల అప్పు చేసి ఏంసాధించారని ప్రశ్నించారు, రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టనున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరో నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, చెలిమెల నర్సయ్య,రమేష్ గౌడ్, రాకేష్, రమణ, సుభాష్ రెడ్డి, జాన్ రెడ్డి, శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

ముప్కాల్:మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వార్షికోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయ ఆవరణలో సంబరాలు జరుపుకున్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గడ్డం చిన్నారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఆకుల రమేష్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆకుల రాజేశ్వర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు..

జక్రాన్‌పల్లి:మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినట్టు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బంగ్లా వసంతరావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు వినోద్, ఎస్సీ సెల్ నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకు పోయిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దేశంలో రాష్ట్రంలో అవినీతి లేని పాలన అందజేస్తామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేర్చుతమని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న డిక్లరేషన్ను ప్రజల ముందు పెట్టి ఆమోదం పొందుతూనే అధికారంలోకి వచ్చిన వెంటనే దాన్ని పూర్తి చేసే బాధ్యత కాంగ్రెస్పై ఉందని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతి రెడ్డి, అరికేల నర్సారెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందన్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నాగేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం 7 మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని, ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా రైతులకునిరంతరాయంగా 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందజేస్తామని, రైతులకు అదుకోవడానికి రెండు లక్షల రూపాయలరూణమాఫీ, ఏడాదికి 12 వేల రూపాయలను అందజేసి తీరుతమని, బీడీ కార్మికులు, వృద్ధులు, వితంతువులకు ఇతరులకు ప్రతి నేలా 4 వేల రూపాయల పెన్షన్ అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు, ఎస్సీ ,ఎస్టీ లకు 6 లక్షలుపూర్తి సబ్సిడీతో అందజేస్తామని చెప్పారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలను ఇచ్చి చుపుతామని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తామని పేర్కొన్నారు. మహిళా విద్యార్థినులకు ఉచితంగా స్కూటీలను అందజేస్తామని, ఆరోగ్య శ్రీ ద్వారా 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలోజిల్లా కిసాన్ ఖెత్ అధ్యక్షులు ముప్పగంగా రెడ్డి, మండలాల అధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్, మోత్కురి నవీన్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి,పోలసని శ్రీనివాస్, డిసిసి డెలిగేట్స్ వాసు, ధర్మ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి,ఎల్లయ్యపిసిసి డెలిగెట్ శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

ఇందల్‌వాయి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్ అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరికెల నర్సారెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమం లో కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు ఎల్‌ఐసి గంగాధర్, డిసిసి డెలిగేట్స్ సుధాకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, ఉప సర్పంచ్ భైరయ్య నాయకులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



ఆర్మూర్‌లో...



ధర్పల్లిలో మాట్లాడుతున్న నాగేష్‌రెడ్డి



భీంగల్‌లో..



ముప్కాల్‌లో..



డిచ్‌పల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఇంటింటికీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా ఉప వైద్య శాఖ అధికారి డాక్టర్ రమేష్

నవతెలంగాణ-ఆర్మూర్

ఇంటింటికి సర్వేనున పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్య ఉప అధికారి డాక్టర్ రమేష్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో గురువారం సీజనల్ వ్యాధుల పట్ల ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈకార్యమాన్ని డాక్టర్ రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సాయి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించారన్నారు ఇంటి పరిసరాలలో కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ డబ్బాలు, పాత కుండలు పనికిరాని వస్తువులను ఉంచుకోరాదని అన్నారు. దానిలో వర్షపు నీరు పడి దోమల లార్వా అభివృద్ధి చెంది డెంగ్యూ చికెన్ గున్యా మలేరియా ఫైలేరియా వంటి వ్యాధులు ప్రభలు తాయని అన్నారు. దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి దోమల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జక్కుల మోహన్ ఆనంద్ ఆశా కార్యకర్తలు శిరీష సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
కామారెడ్డి
3
శుక్రవారం సెప్టెంబర్ 08, 2023 www.navatelangana.com

గణేష్ నవరాత్రులు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

● ఎస్సై సుధాకర్

నవతెలంగాణ-రామారెడ్డి



మాట్లాడుతున్న ఎస్ఐ

రాబోయే గణేష్ నవరాత్రులను శాంతియుతంగా, ప్రశాంత వాతావరణంలో, నిర్వహించుకోవాలని ఎస్సై సుధాకర్ సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం గణేష్ పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఉత్సవాలు చేపట్టే నిర్వాహకులు తమ వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. వదంతులు నమ్మొద్దని, శాంతి యుతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించార. కార్యక్రమంలో రామారెడ్డి, గ్రామ సర్పంచ్ సంజీవ్, బి ఆర్ ఎస్ నాయకులు తుపాకుల రాజేందర్ గౌడ్, గణేష్ నవరాత్రుల మండప నిర్వాహకులు, ఏఎస్ఐ రవీందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన

నవతెలంగాణ-పిట్లం

ఎయిడ్స్ మహమ్మారిపై జాగ్రత్తలు పాటించాలని ఓఆర్ డబ్ల్యూ నాజియా సూచించారు. మండల కేంద్రంలోని శాంతినగర్ కాలనీలో బుధవారం సాయంత్రం ఎన్జీవో సేవా సంఘం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరంతో పాటు ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా నాజియా మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాల న్నారు. ముఖ్యంగా ఎయిడ్స్ మహమ్మారి పై అవగాహన కలిగి ఉండాలని రక్త మార్పిడిలో, ఇంజక్షన్ , సేల్యూర్ హెయిర్ కటింగ్ షాపులలో, బయట తిరుగుళ్లలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆరోగ్యం పట్ల అజాగ్రత్తగా ఉండరాదని ఏ చిన్న సమస్య తలెత్తిన డాక్టర్‌ను సంప్రదించి ఆయన సలహా మేరకు మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘ సభ్యులు రోజా , పరమేశ్వరి , పి ఈ లక్ష్మి అంగన్వాడీ టీచర్ జయంతి తదితరులు పాల్గొన్నారు.

మురిపాల ముకుందా..





తాడ్వాయిలో చిన్నికృష్ణుడు



పిట్లంలో నిర్వహించిన వేడుకల్లో చిన్నా, పెద్ద సందడి..



రామారెడ్డిలో గోపికల వేషధారణలో బాలికలు

నవతెలంగాణ-పిట్లం

జిల్లా వ్యాప్తంగా కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కృష్ణుడు, గోపిక వేషదారణ వేయించి మురిసి పోయారు. పలుచోట్ల ఉట్టి కొట్టే పోటీలు నిర్వహించగా.. మరికొన్ని చోట్ల ర్యాలీలు నిర్వహించారు.

పిట్లం మండలంలోని చిన్న కొడగల్ గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు గురువారము ఘనంగా నిర్వహించారు. పలు కాలనీల్లో చిన్నారులు కృష్ణుడి, గోపికల వేషధారణలతో పలు సంస్కృతిక కార్యక్రమాలతో పాటు సాంప్రదాయంగా ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు నిర్వహించిన ఆటలు , పాటలు పలు సంస్కృతిక కార్యక్రమాలకు గ్రామ పెద్దలు మంత్ర ముగ్దులయ్యారు.

లింగంపేట్ : కృష్ణాష్టమి దినోత్సవం పురస్కరించుకొని లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బలరామ శ్రీకృష్ణ వేషధారణ వేసి యువకులు ప్రధాన వీధుల గుండా ఊరే గింపు నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహి ంచారు. యువకులు ఆసక్తితో పాల్గొన్నారు. చిన్నారుల వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి.

తాడ్వాయి : తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులంతా శ్రీ కృష్ణుని వేషధారణలో, అందమైన గోపికమ్మల వేషధారణలో అలరించారు. ఈ ఉత్సవంలో భాగంగా చిన్నారులు ఉట్టి కొట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి మాట్లాడుతూ కృష్ణష్టమి విశిష్టత తెలియజేశారు. ఈ ఉత్సవంలో పాఠశాల ఉపాద్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

సదాశివనగర్: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం శ్రీ కృష్ణ జన్మష్టమి వేడుకలను నిర్వహించుకున్నారు. మండలంలోని లింగంపల్లి, కల్వరాల్, సదాశివనగర్ గ్రామాల్లో వేడుకలు చేపట్టారు. ప్రధాన కూడలిలో పాలు పెరుగుతో ఉట్లు ఉట్లు కొట్టారు.

రామారెడ్డి :మండలంలోని పోసానిపేట, జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు విద్యా మందిర్‌తో పాటు ఆయా గ్రామాల్లోని పాఠశాలలో గోకులాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గోపికల, శ్రీకృష్ణుని వేషాదారులతో విద్యార్థు ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, పాఠశాల విద్యా కమిటీ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్‌సిటీ : హోవర్డ్ హైస్కూల్‌లో చిన్నారుల సందడి..



సదాశివనగర్‌లో..



లింగంపేట్‌లో..



నిజామాబాద్‌సిటీ : లిటిల్‌స్కాలర్ స్కూల్‌లో వేడుకలు

చికిత్స పొందుతూ యువకుడు మృతి

● దోమలమందు పిచికారి చేస్తుండగా తీవ్ర అస్వస్థత

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండలం ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన కుమ్మరి రాజు (32) చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... గత వారం రోజుల క్రితం తాడ్వాయి గ్రామంలో దోమల మందు పిచికారి చేయడం కోసం రాజు కూలికి వచ్చాడు. దోమల మందు పిచికారి చేస్తున్న సమయంలో సేఫ్టీ దుస్తులు, మాస్కు ధరించకుండానే దోమల మందు పిచికారి చేయడంతో శరీరంపై దోమల మందు పడింది. దీంతో చర్మం ఊడిపోయింది. రాజు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు నిజామాబాద్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉండడంతో బుధవారం నిజామాబాద్ నుంచి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఈ విషయమై రాజు భార్య మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలు అరికట్టవచ్చు

● సీసీ కెమెరాలో ప్రారంభించిన జిల్లా ఎస్పీ



మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

పెద్దకొడప్ గల్ మండలంలోని పోచారం తండాలో గ్రామస్తుల సహకారం రూ.1,55,000తో నూతనంగా 14 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురువారం కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సీసీ కెమెరాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామస్తులు మమేకమై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నందుకు గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో దొంగతనాలు దోపిడీలు జరుగుతే గనక సీసీ కెమెరాలు రికార్డు అయిన దొంగలను సులువుగా పట్టుకునే అవకాశం ఉంటుందని ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానమని మారుమూల గ్రామంలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైనవిషయమని అన్నారు. కార్యక్రమంలో డిఎస్‌పి జగన్నాథ్ రెడ్డి, సిఐ కృష్ణ, ఎస్ఐ కోణారెడ్డి, కృష్ణారెడ్డి, విజయ్ కొండ, సర్పంచ్ మదన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడ్డ ఇసుక వేలం పాట

నవతెలంగాణ-బిచ్కుంద

మంజీర పరివాహక ప్రాంతం నుండి అనుమతులు లేకుండా రాత్రి సమయాల్లో బొలెరో వాహనాల్లో ఇసుక తరలిస్తుండగా గత నెల 22వ తేదీన రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. పట్టుకున్న బొలెరో వాహనాలు పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి అందులోని ఇసుకను నేడు శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ లక్ష్మణ్ ప్రకటన ద్వారా తెలిపారు. ఔత్సాహికులు ఎవరైనా ఈ వేలంపాటలో పాల్గొనవచ్చు అని సూచించారు.

గల్ఫ్‌లో కార్మికుని ఆత్మహత్య

నవతెలంగాణ-రామారెడ్డి



పల్లెల స్వామి(ఫైల్)

అప్పు తీర్చి, కుటుంబానికి ఆసరాగా నిలబడుతాడన్న కొడుకు.. ఉరికొయ్యకు వేలాడాడని తెలియగానే.. ఆ తల్లిదండ్రుల గుండె ఆగినంత పనైంది. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని గిద్ద గ్రామానికి చెందిన పల్లెల స్వామి (23).. వారి కుటుంబానికి అయిన అప్పులను తీర్చేందుకు గల్ఫ్ దేశం బెహరన్ కార్మికునిగా బతుకుతెరువు కోసం గత రెండు సంవత్సరాల క్రితం వెళ్లాడు. పని చేస్తూ చాలీచాలని వేతనం వస్తున్నా. అప్పులు తీర్చాలనే తపనతో జీవనాన్ని కొనసాగిస్తూ, వచ్చిన కొద్దిపాటి డబ్బులను కుటుంబానికి పంపిస్తున్నాడు. అయితే ఇటీవల నాలుగు నెలల వేతనం డబ్బులను సైబర్ నేరగాళ్లు కాజేయగా, రాఖీ పౌర్ణమి రోజు కుటుంబ సభ్యులతో మాట్లాడి, శనివారం కంపెనీ బిల్డింగులో కిచెన్ లో నైలాన్ తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తోటి మిత్రులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపారు. కానరాని దేశంలో కొడుకు ప్రాణం తీసుకున్నాడని తెలిసి తల్లిదండ్రులు గుండెలవిసేలా రోధించడం.. అక్కడున్న వారిని కలిచివేసింది. వారం రోజుల్లో మృతదేహం స్వగ్రామానికి చేరుకుంటుందని గల్ఫ్ కార్మికుల సంక్షేమ సంఘం రామారెడ్డి మండల అధ్యక్షులు బండ సురేందర్ రెడ్డి తెలిపారు.

మంజీర పరవళ్లు

● రాతి వంతెన తాకుతూ ప్రవహిస్తున్న వరద



రాతివంతెనను తాకుతూ ప్రవహిస్తున్న మంజీర

నవతెలంగాణ-బోధన్

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సాలూర మంజీర నది వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తోంది. నిజాంసాగర్ ప్రాజెక్టుకు వరద పెరగడంతో ప్రాజెక్టు అధికారులు నీటిని విడుదల చేశారు. దాంతో మంజీరకు వరద ఉధృతి పెరిగింది. మంజీర నీటిని తిలకించేందుకు పరిసర ప్రాంతాల వారు తరలివస్తున్నారు. పురాతన రాతి వంతెనను తాకుతూ ప్రవహిస్తున్నాయి.

పేదవాడి గుండెతలుపు తట్టేలా

భారత్ జోడో యాత్ర



దోమకొండలో..

● ఏడాది పూర్తి కావడంతో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీలు

నవతెలంగాణ-విలేకరులబృందం



రామారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

దేశ చరిత్రలోనే సబండ వర్గాలను కలుపుకుంటూ ప్రతి పేదవాని గుండె తలుపు తడుతూ వారి సాధక బాధకాలు తెలుసుకునేలా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో హాత్‌సే హాత్ భారత్‌జోడో యాత్ర సాగిందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. యాత్ర పూర్తయి ఏడాది కావడంతో పలుచోట్ల ఆ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీలు చేపట్టారు.

మాచారెడ్డి : మాజీమంత్రి షబ్బీర్ అలీ, కామారెడ్డి డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మాచారెడ్డి మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించినట్టు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నునవత్ గణేష్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మినుకూరి బ్రహ్మానంద రెడ్డి ఎస్టీ సెల్ అధ్యక్షులు నౌసిలాల్ నాయక్ యూత్ అధ్యక్షులు చెల్లాపురం రాజిరెడ్డి మండలానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

సదాశివనగర్: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నంది విగ్రహం వరకు కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం ర్యాలీ నిర్వహించినట్లు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కాట్మండి సంతోష్ పాటిల్ తెలిపారు. రాహుల్ గాంధీ బారత్ జోడో పాదయాత్ర సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఈకార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట్ : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు అంకం కృష్ణారావు మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల కష్టాలన్నీ తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీపట్టణ అధ్యక్షులు గంగాధర్ గౌడ్, సీనియర్ నాయకులు వీరన్న, బాలకిషన్, పట్టణ ఉపాధ్యక్షుడు చంద్రం, యువజన అధ్యక్షులు మీర్ షాదుల్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు షేక్ జమీల్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు హర్ష వర్ధన్, మైనారిటీ నాయకులు అప్సర్, అల్తాఫ్, ముజాహిద్, వాజిద్, దళిత నాయకులు భీమయ్య, బాల రాజు, బాగయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి: రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కడతారని, అధికార పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మబోరని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దికుంట నరస గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంతో పాటు రెడ్డిపేటలో, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయిని నర్సింలు, కుమ్మరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు గాంధారి మండలం గౌరారం తండా గ్రామానికీ చెందిన ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు (ప్రకాష్, జవహర్, ఉత్తమ్, వినోద్ తదితరులు) టీపీసీసీ ఉపాధ్యక్షులు మదన్ మోహన్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మదన్ మోహన్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు.

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా బస్టాండ్ వరకు గురువారం ఎల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు భారత్ జోడో యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు మదన్ మోహన్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ విద్వేషా విభజన రాజకీయల వల్ల దేశలోని ప్రజల మధ్య విభజన ఏర్పడింది అని, మతాల పేరు మీద ప్రాంతల పేరు మీద, కులాల పేరు మీద, ఆహారపు అలవాట్ల పైన ప్రజల మధ్య దూరం పెరిగింది అని అన్నారు. వీటన్నిటిని తొలగించి దేశం ఒక్కటే అని అందరం ఒక్కటే అని విద్వేషాలు వదిలి అందరం కలిసి ప్రేమ, ఆప్యాయత, సోదరభావంతో ఉండాలి అని సందేశంతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 130 రోజుల పాటు, 4000 కిలోమీటర్ల మేర భారత్ జోడో యాత్ర పేరు మీద రాహుల్ గాంధీ పాదయాత్ర చేసినట్టు తెలిపారు. ఈ యాత్రకు దేశంలోని అన్ని వర్గాల నుండి అన్ని రాష్ట్రాలలో ప్రజలు మద్దతు తెలిపి అక్కున చేర్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లారెడ్డి,నియోజిక వర్గం,కాంగ్రెస్ పార్టీ నాయకులు, లక్ష్మణ్ టాగుర్,నారాగౌడ్,గాంధారి ఎంపీటీసీ తూరుపు రాజు,నాగిరెడ్డి పేట నాయకులు, కార్యకర్తలు యం వై యాప్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : దోమకొండ మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద నుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన విధుల గుండా గురువారం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అబ్రబోయిన స్వామి, మండల అధ్యక్షులు చంద్రయ్య గారి అనంత రెడ్డి మాట్లాడుతూ దేశంలో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జోడో యాత్రలో 76 నియోజకవర్గాలలో 4081 కిలోమీటర్లు పాదయాత్ర చేయడంతో ప్రజల ఆదరణ పెరిగిందని, వచ్చే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులూ ఐకమత్యంగా ఉంటూ కాంగ్రెస్‌కు మద్దతు తెలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాము మధు, నాయకులు ఆశ పోయిన శ్రీనివాస్, పల్లె రామ స్వామి గౌడ్, రమేష్, గోపాల్ రెడ్డి నాగారపు రాములు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో పలువురి చేరికలు



రాజంపేటలో..



ఎల్లారెడ్డిలో...

కులసంఘాల భవన నిర్మాణాలకు సిడిపి నిధులు మంజూరు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా నిజామాబాద్ నగరంలోని వివిధ కుల సంఘాలకు సంబంధించిన భవనాల నిర్మాణం కోసం 30 లక్షల రూపాయలు సీడీపీ కోటా కింద నిధులను మంజూరు చేశారు. వాటి ప్రొసీడింగ్ కాపీలను అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కుల సంఘాల సభ్యులకు అందజేశారు. పంచముఖి హనుమాన్ ఆలయం షెడ్ వినాయక్ నగర్ 10 లక్షలు, మేదరి సంఘం కమ్యూనిటీ హాల్ గాజుల్ పెట్‌కు 10 లక్షలు, బైతుల్ మాల్ కమ్యూనిటీ హల్ ఆటో నగర్‌కు 10 లక్షలు సిడిపి నిధులకు సంబంధించిన కాపీలను కుల సంఘాల ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మేయర్ ఆకుల సుజాత, కార్పొరేటర్లు మల్లేష్ యాదవ్, శివచరణ్, బీఆర్ఎస్, నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, సూదం రవి చందర్, సత్య ప్రకాష్, కులచారి సంతోష్, మాజీ కో ఆప్షన్ మెంబర్ పద్మతదితరులు పాల్గొన్నారు.

సదరం క్యాంపునకు 8న స్లాట్ బుకింగ్ చేసుకోవాలి

నవతెలంగాణ-ఎడపల్లి

సదరం క్యాంపునకు హాజరయ్యేవారు ఈనెల 8న అందుబాటులో ఉన్న మీ సేవలో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, సిడిఎస్ ఎడపల్లి మండల పర్యవేక్షకురాలు వినోద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13, 20 ,27 తేదీల్లో నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో క్యాంపు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఐదు రకాల వికలాంగత్వం (390)స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. హాజరయ్యే వారు మెడికల్ రిపోర్టు, సంబంధిత ఎక్స్రేలు తమ వెంట తీసుకుని హాజరు కావాలని వారు కోరారు. క్యాంపునకు వచ్చే వ్యక్తులకు తోడుగా ఒకరు మాత్రమే రావాలని తెలిపారు. సర్టిఫికెట్ గడువు ముగిసిన వారు వెంటనే తీసుకోవాలని పేర్కొన్నారు. లేకపోతే వికలాంగుల ఆసరా పెన్షన్ నిలిపివేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

గురువులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానించిన లయన్స్‌క్లబ్, జేసీఐ ఇందూర్ సభ్యులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్,జెసిఐ ఇందూర్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిజామాబాదు నగరంలోని జిల్లా పద్మశాలి సంఘ భవనంలో గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పది మంది ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ జిల్లా అదనపు కార్యదర్శి కరిపె రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా ఉత్తములుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర మరవలేనిదన్నారు. పుస్తకాలలో ఉన్న విషయంతో పాటు ప్రాపంచిక జ్ఞానాన్ని విద్యార్థులకు తెలియజెప్పాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు..లయన్స్ ఏరియా కోఆర్డినేటర్ పి.లక్ష్మినారాయణ,క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జిల్కార్ జయానంద్,చింతల గంగాదాస్, కోశాధికారి మచ్చ రవీందర్, ప్రోగ్రామ్ చైర్మెన్ ప్రశాంత్,పూర్వాధ్యక్షులు పుల్గం హన్మాండ్లు, జెసిఐ ఇందూర్ అధ్యక్షులు నయన్, పూర్వ అధ్యక్షురాలు లావణ్య, ఉపాధ్యక్షురాలు సుకన్య, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు రవీందర్ గుప్త, డైరెక్టర్లు పాల్గొన్నారు.

నిజాంపూర్, నాలేశ్వర్ రోడ్డును పరిశీలించిన అధికారులు



అధికారులతో మాట్లాడుతున్న సర్పంచ్

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని నిజాంపూర్ నుండి నాలేశ్వర్ వరకు వేస్తున్న రోడ్డును ఆర్అండ్‌బి ఎస్‌సి రాజేశ్వర్ రెడ్డి, ఈఈ సురేష్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాలేశ్వర్ శివాజీ విగ్రహం నుండి శివాలయం వరకు రోడ్డున పరిశీలించి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరిన్ సాయిబాబా ఆలయం నుండి శివాజీ విగ్రహం వరకు సుమారు 150 మీటర్ల వరకు ఫోర్ లైన్ రోడ్డు వేయాలని కోరగా ఎస్సీ రాజేశ్వర్ రెడ్డి ఎస్టిమేషన్ వేయాలని డిఈకి ఆదేశించారు. కార్యక్రమంలో డి ఈ మోహన్, ఏఈ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మేయర్ కుమారుని వివాహానికి హాజరైన ప్రజాప్రతినిధులు



వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత, ఎంఎల్ఏలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగర మేయర్ దండు నీతు కిరణ్-చంద్ర శేఖర్ కుమారుని వివాహానికి గురువారం నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తాతో కలిసి హాజరయ్యారు. నూతన వధూవరులని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

నర్సింహారెడ్డికి జిల్లా ఉత్తమఉపాధ్యాయుని అవార్డు



ఉత్తమ ఉపాధ్యాయులు నర్సింహారెడ్డికి ప్రశంసాపత్రం అందజేస్తున్న మంత్రి

నవతెలంగాణ-ఎడపల్లి

విద్యార్థుల బంగారు భవిష్యత్తులో కీలక పాత్ర ఉపాధ్యాయులేదేనని రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అభివర్ణించారు. సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధా కిషన్ జన్మదిన సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు నిజామాబాద్ సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితోపాటు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా పరిషత్ చైర్మన్ దాదానగర్ విట్టల్ రావు, ఆకుల లలిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన నరసింహారెడ్డిని సన్మానించారు. మండలంలోని జానకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రేడ్ 2 ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న నరసింహ రెడ్డి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. జిల్లాస్థాయి ఉపాధ్యాయ ప్రశంస పత్రాన్ని నర్సింహారెడ్డి అందుకోవడం మండలానికే గర్వకారమని మండల పిఆర్ టి యు(టిఎస్) శాఖ, అధ్యక్షులు అభిమన్యు, కోశాధికారి అశోక్, ప్రధాన కార్యదర్శి శంకర్, మండలంలోని ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



బాల్కొండ:శాంభవి హైస్కూల్లో కృష్ణాష్టమి వేడుకల్లో కృష్ణుడు, గోపికలుగా చిన్నారులు

నవతెలంగాణ-విలేకరులు

కంఠేశ్వర్ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ విద్యుత్‌నగర్ ప్రాంతానికి చెందిన ఇద్దరు చిన్నారులు అక్క చెల్లెలు చైత్ర, సరయు గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి కృష్ణుడు, గోపిక వేషాధారణలో అలరించారు. స్థానికులు ఆనందంతో కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

బాల్కొండ: బాల్కొండ మండల కేంద్రంలో రెండు రోజులుగా జరుగుతున్న "శ్రీకృష్ణ జన్మాష్టమి" వేడుకల్లో భాగంగా గురువారం కృష్ణ మందిరం వద్ద జరిగిన వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈసందర్భంగా భక్తులు చిన్నారులు నృత్యాలు చేసి అందరినీ అలరించారు."ఉట్టి కార్యక్రమాన్ని సర్పంచ్ భూస సునీత ప్రారంభించారు.కృష్ణ మందిర ప్రహరీ గోడ నిర్మాణానికి ముప్కాల్ మాజీ సర్పంచ్ ముస్కు భూమేశ్వర్ నిర్మిస్తామని హామీ ఇవ్వడంతో ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్,ఎంపీటీసీ కన్న లింగవ్వ,నాయకులు పుప్పాల విద్యా సాగర్, కన్న పోషెట్టి, పెంటు లింబాద్రి,మాసం గోపి,అబ్బగొన్న శ్రీనివాస్ గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు కత్రాజి నరేందర్,ఆరేపల్లి పోతరాజు,గుండ్రత్తి పోశెట్టి,మైస రాజేశ్వర్,ఈర్ల భూమేష్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



రెంజల్‌లో చిన్నికృష్ణుడు

భీంగల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో చదువుతున్న చిన్నారులు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణతో ఉట్టి కొట్టడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం చిన్నారులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల తరవున మెమెంటోలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల గౌరవ అధ్యక్షుడు నర్సయ్య, ప్రధానాచార్యులు రవికుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నర్సారెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాల్కొండ: మండల కేంద్రంలోని శాంభవి హైస్కూల్లో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడిగా, విద్యార్థినిలు గోపికల అలంకరణ అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మధుసూదన్ రాజు, కరస్పాండెంట్ రవీన్ ప్రసాద్, ప్రిన్సిపాల్ ఇంద్రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెంజల్ :మండలంలోని దూపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. 30 సంవత్సరాలుగా యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మహిళలు మంగళహారతులతో, పురుషులు భజనలు చేస్తూ హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులు, యువత ఉట్టి కొట్టడం పలువురిని ఆకర్షించింది. ఉట్టి కొట్టిన యువకుడికి రెండు తులాల వెండి బ్రాస్లెట్ ను బహూకరించారు. అనంతరం గ్రామస్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు లింగన్న యాదవ్, సుదర్శన్ యాదవ్, ధనుర్ శంకర్ యాదవ్, సహదేవ్, నరసయ్య, అశోక్, రాములు, దత్తు, అజయ్, భాస్కర్, గంగాధర్ దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్: మండల కేంద్రంలో యాదవ సంఘం అధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులతో నృత్యాలను చేయించారు. అనంతరం గ్రామంలో ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర చేపట్టారు. అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో యాదవుల సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



బాల్కొండ: శాంభవిలో గోపికమ్మగా స్మరాశిని



కంఠేశ్వర్‌లో..



భీంగల్ : సరస్వతి విద్యామందిర్‌లో వేడుకలు



మాక్లూర్‌లో..

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బాగేపల్లి గ్రామంలో సీఎం కేసీఆర్, బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ ఆమేర్‌ల చిత్రపటాలకు సర్పంచ్ పాముల సాయిలు, ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ ఆమేర్ రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని, 10 గ్రామాలకు సంబంధించిన లింకు రోడ్లకు బిటి రోడ్డు నిధులు మంజూరు చేయించాలని ఆయన అన్నారు. ఎస్టి సబ్ ప్లాన్ కింద ప్రత్యేక చొరవ తీసుకొని, రెంజల్ మండలానికి 9 కోట్ల 50 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుదర్శన్, సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, భూమేష్, విట్టల్, నర్సింలు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

బీర్ఎస్‌లో చేరిన జలాల్‌పూర్ కాంగ్రెస్, బిజెపి నాయకులు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి వేముల



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

నవతెలంగాణ-బాల్కొండ

మండలంలోని జలాల్ పూర్ గ్రామానికి చెందిన 60మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు గురువారం వేల్పూర్ మండల కేంద్రంలోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో జలాల్‌పూర్ గ్రామ నాయకుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బాల్కొండ నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తౌటు గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా సాగర్,గ్రామ శాఖ అధ్యక్షుడు గద్బందా ప్రదీప్,స్థానిక సర్పంచ్ గద్బందా కల్పన-అనీల్,ఉపసర్పంచ్ జక్క లింబారెడ్డి, రైతు బంధు గ్రామ కో ఆర్డీఎటర్ గుండేటి మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ద్యాగ నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీ జక్క నర్సారెడ్డి, జలాల్‌పూర్ లిఫ్ట్ చైర్మన్ గడ్డం గంగారెడ్డి, పార్టీ యువజన నాయకులు శ్రీకాంత్ గౌడ్, దామ దీపక్, తలారి సంజీవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నిరాష్ట్రాల్లో తెలంగాణ రైతు పథకాలు అమలుచేయాలి

- అఖిలభారత రైతు నాయకుల అభిప్రాయం

నవతెలంగాణ-ఆర్మూర్

అఖిల భారత రైతు నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో దక్షిణ భారత రైతు సంఘాల సమైక్య అధ్యక్షులు, పట్టణానికి చెందిన కోటపాటి నరసింహనాయుడు కర్ణాటక లోని బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. రెండు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో ఇండియన్ కో ఆర్డీ నేషన్ కమిటీ ఆఫ్ ఫార్మర్స్ రైతు నాయకులు " కర్ణాటక సంయుక్త రాజ్య రైతు సంఘ ఆధ్వర్యంలో సమావేశం జరిపి ---ఫ్రీట్రేడ్ వల్ల భారత రైతులు, వ్యవసాయ రంగంపై దాని ప్రభావం " దేశంలోని ప్రముఖ రైతు నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రపంచ వాణిజ్య సంస్థతో కుదిరిన ఒప్పందాలు, జరుగుతున్న చర్చలు దానివల్ల భారత రైతాంగం ఎదుర్కో బోయే ముప్పు గుర్తించి వక్తలు వివరించారు. రైతు నాయకులతోపాటు ప్రత్యేక ఆహ్వానితుడిగా దక్షిణ భారత రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కోటపాటి నరసింహం నాయుడు పాల్గొన్నారు. భారత దేశం డబ్ల్యూ టి ఓ లో చేరకుండా బహిస్కరించి ఫ్రీ ట్రేడ్ పేరుతో అభివృద్ధి చెందిన దేశాల ఉచ్చులో పడకుండా భారత రైతులను , వ్యవసాయ రంగాన్ని కాపాడాలని సెంటర్ గవర్నమెంట్‌ను డిమాండ్ చేశారు .తెలంగాణ మోడల్ రైతు సంక్షేమ పథకాలపై విస్తృత చర్చ ...ఈ సమావేశంలో కోటపాటి నరసింహం నాయుడు ప్రవేశపెట్టిన తీర్మానంలో తెలంగాణలో విజయవంతంగా కెసిఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న రైతుబంధు , రైతు బీమా, పంటల కొనుగోలు , సాగునీటి ప్రాజెక్టులు , ఉచిత 24గంట విద్యుత్తు వివిధ పథకాలను వివరించారు . దీనిపై స్పందిస్తూ " తెలంగాణ రైతులకు అందిస్తున్న పథకాలు అన్ని రాష్ట్రాలలో అమలు చేస్తే బాగుంటుందని , దాని కొరకై అన్ని రాష్ట్రాలలో " సంయుక్త కిసాన్ మోర్చా" కార్యాచరణ చేపట్టాలని అభిప్రాయ పడ్డారు. రాకేష్ తికాయాత్ మాట్లాడుతూ తాను స్వయంగా తెలంగాణలో పర్యటించి ముఖ్యమంత్రిని కలిసి చర్చించానని ఇప్పటికే ఐదు సంవత్సరాలలో 73వేల కోట్లు రైతుబంధు , రెండు లక్షల కోట్లు సాగునీటి ప్రాజెక్టులు, లక్ష కోట్లు ఉచిత విద్యుత్తు కోసం కేటాయించడం గొప్ప విషయం అని అన్ని రాష్ట్రాలు తెలంగాణ ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. త్వరలో ఢిల్లీలో ప్రత్యేక సమావేశం నిర్వహించి , సంయుక్త కిసాన్ మోర్చాలో కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు



సమావేశంలో మాట్లాడుతున్న రైతు నాయకులు

స్నేహితురాలి కూతురు పెళ్లికి కానుకగా రూ.లక్ష అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు తమ తోటి స్నేహితురాలు పూజారి రాధిక కూతురు పెళ్లికి రూ. లక్ష కానుకగా అందించడం ద్వారా తమ స్నేహాన్ని చాటుకున్నారు. మూడు దశాబ్దాల క్రితం పాఠశాలలో కలిసి చదువుకున్న స్నేహితురాలు తన కూతురు పెళ్లి చేస్తుందన్న విషయం తెలుసుకున్న స్నేహితులు ఆర్థికంగా తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో స్నేహితులంతా కలిసి రూ. లక్ష పోగు చేశారు. పోగు చేసిన డబ్బులను గురువారం కమ్మర్‌పల్లిలో స్నేహితురాలు పూజారి రాధిక ఇంటికికెళ్లి పచ్చని పందిరిలో రూ.లక్ష చెక్కు రూపంలో పెళ్లి కూతురు మన్వితకు అందజేశారు. కొన్ని సంవత్సరాల క్రితం రాధిక భర్త సూర్యప్రకాష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. భర్తను కోల్పోయిన రాధిక కూతురు పెళ్లి చేస్తున్న నేపథ్యంలో కలిసి చదువుకున్న స్నేహితులు రూ. లక్ష పెళ్లి కానుకగా అందించడం ద్వారా రాధిక కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటు అందించారు. ఆర్థికంగా తోడ్పాటు అందించిన తన బ్యాచ్ స్నేహితులకు రాధిక కృతజ్ఞతలు తెలిపారు.తమ స్నేహితుల్లో ఎవరికి బాధ కలిగిన ఆర్థికంగా తోడ్పాటు అందించడం ద్వారా సహాయం చేయాలని సంకల్పించినట్లు తెలిపారు. కాగా శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో మన్విత వివాహం జరగనుంది. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చింత గణేష్, సల్లూరు రమేష్ గౌడ్, కోటగిరి రజాగౌడ్, రాధా కిషన్, మహమ్మద్ షరీపోద్దిన్, రామారావు, సంటి మోహన్, తదితరులు పాల్గొన్నారు.



పెళ్లికానుకగా లక్షరూపాయల చెక్కు అందజేస్తున్న స్నేహితులు

బీఆర్ఎస్ బూత్ సమావేశం

నవతెలంగాణ- నవీపేట్

అభంగపట్నం గ్రామంలో బీఆర్ఎస్ బూత్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సంగెం శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసేందుకు బూత్ లెవెల్ సమావేశాలను నిర్వహిస్తున్నామని అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంకై చేయాల్సిన కృషికై చర్చించారు.ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ చైర్మన్ అబ్బన్న, డైరెక్టర్ ఉమామహేశ్వరరావు, సాయిబాబా, సతీష్, పులి సాయిలు, రాము, సయ్యద్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మినీ ట్యాంకు బండు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మల్లారెడ్డి చెరువును మినీ ట్యాంకు బాండ్‌గా అభివృద్ధి చేస్తున్న సందర్భంగా గురువారం మల్లారెడ్డి చెరువు కట్ట వద్ద జరుగుతున్న మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్, బీఆర్ఎస్ నాయకులు కాందేశ్ శ్రీనివాస్ ,పండిత్ పవన్ బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్ మాజీ వైస్ చైర్మన్ లింగాగౌడ్, పోలా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మొరం అక్రమ తవ్వకాలు అడ్డగింత

నవతెలంగాణ-కోటగిరి

మండలం లోని రాంపూర్ గ్రామ శివారులో గురువారం వర్షంలోనూ అక్రమ మొరం త్రవ్వకాలు జరుగుతున్న విషయం తెలుసుకొని కోటగిరి ఎంపీటీసీ మనోహర్ మరి కొంతమంది కాంగ్రెస్ నాయకులు చేరుకుని త్రవ్వకాలను ఆపివేశార.ు ఎటువంటి అనుమతులు లేకుండా పోచారం శ్రీనివాసరెడ్డి తనయుల పేరిట అక్రమంగా మొరం తరలిస్తున్నారని అధికారులు అడ్డుకట్ట వేయాలని వారు డిమాండ్ చేశారు. ఎటువంటి అనుమతి పత్రాలను లారీడ్రైవర్లు చూపించకపోవడం పై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోకుంటే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు



మొరం తవ్వాకాలు అడ్డుకుని మాట్లాడుతున్న ఎంపీటీసీ మనోహర్

ఆలయ నిర్మాణానికి భూమి విరాళంగా అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్ పల్లి గ్రామంలో గొల్ల యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన మల్లన్న గుడికి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, రైతు బంధు సమితి గ్రామ అధ్యక్షులు కొమ్ముల రాజేందర్ సొంత భూమి విరాళంగా అందజేశారు. మల్లన్న గుడి నిర్మాణానికి అవసరమైన నాలుగు గుంటల భూమిని గొల్ల యాదవ సంఘం సభ్యులకు విరాళంగా అందించారు. ఈ మేరకు గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్, గ్రామ పెద్దల సమక్షంలో నాలుగు గుంటల భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పత్రాలను గొల్ల యాదవ సంఘం సభ్యులకు అందజేశారు. భూమిని విరాళంగా అందజేసిన దాత కొమ్ముల రాజేందర్‌కు గొల్ల యాదవ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నవీన్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ కుంట ప్రతాప్, నాయకులు ఏశాల ముత్తన్న, అశోక్, రాజేశ్వర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీధర్, నాగుల రంజిత్, రాజేశ్వర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న కొమ్ముల రాజేందర్

మంత్రి ప్రశాంత్ రెడ్డికే మా ఓటు

- దోంచంద ఎస్సి(మాదిగ)ల ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-ఏర్గట్ల

రాబోయే ఎన్నికల్లో మంత్రి ప్రశాంత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించుకుంటామని, దోంచంద గ్రామానికి చెందిన 30 ఎస్సి(మాదిగ)కుటుంబాల సోదర, సోదరి మణులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామ అభివృద్ధికి మంత్రి సహకారం అందించడం వల్లే మేము ఈ నిర్ణయం తీసుకున్నామని, మంత్రి ప్రశాంత్ రెడ్డి మరోసారి గెలిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గద్దె రాధ గంగారాం,ఉపసర్పంచ్ సోమిరెడ్డి శ్రీనివాస్,తాళ్ళ రాంపూర్ పీఏసీఎస్ అధ్యక్షులు పెద్దకాపుల శ్రీనివాస్,బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నాగిరెడ్డి రాజేంధర్,కుల సంఘ పెద్దలు,సభ్యులు పాల్గొన్నారు.

12 యూనిట్ల గొర్రెలు పంపిణీ

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని ఓడ్యాట్ పల్లి గ్రామంలోని 12 మంది లబ్ధిదారులకు గొర్రెలను డా. కిరణ్ దేశ్ పాండే అధ్వర్యంలో పంపిణీ గురువారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుధ రాజేశ్వర్, లబ్ధిదారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పంపిణీ చేసిన గొర్రెలు

ఉన్నత విద్యలో కాంట్రాక్ట్ ప్రొఫెసర్లే కీలకం

- టీయూలో టెంట్ కింద భోజనాలు చేస్తు నిరసన తెలిపిన వర్సిటీ కాంటాక్ట్ అధ్యాపకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు ఉన్నత విద్యలో కీలకపాత్ర పోషిస్తున్నారని వారిని రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత వంద రోజులుగా చేపడుతున్న ఆందోళనలలో భాగంగా తెలంగాణ యూనివర్సిటీ లోకాంట్రాక్ట్ అధ్యాపకులు టెంటు వేసి నిరసన కార్యక్రమాలను ఉధృతం చేశారు. మూడవరోజు గురువారం నిరసనల్లో టెంట్ కింద వర్సిటీ అధ్యాపకులు మధ్యాహ్నం భోజనం చేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిరసనను కొనసాగిస్తూ రాష్ట్రంలోని 1445 మందిని బేషరతుగా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకుల పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొని మీ వెంట మేము సైతం అంటూ తమ మద్దతు తెలుపుతూ కాంట్రాక్టు అధ్యాపకులందరినీ రేగులరైజ్ చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ను కోరారు. ముఖ్య అతిథిగా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వి. దత్తహరి పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి విద్యాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కాంట్రాక్ట్ అధ్యాపకుడు డాక్టర్ కిరణ్ రాథోడ్ తల్లిదండ్రులు రిటైర్డ్ వ్యవసాయ శాఖ మండల అధికారి కిషన్-రాధిక లు టెంట్ వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ గంగా కిషన్, డాక్టర్ కిరణ్ రాథోడ్, డాక్టర్ దేవరాజు శ్రీనివాస్, డాక్టర్ డానియల్, డాక్టర్ నేత, డాక్టర్ వి. జలంధర్, డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, డాక్టర్ జి. శ్రీనివాస్, డాక్టర్ సురేష్, డాక్టర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళనలో పాల్గొన్న కాంట్రాక్టు అధ్యాపకులు

మాజీ ఎంపిటిసి భర్త మృతి
నివాళులర్పించిన నగేష్ రెడ్డి

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని కాల్పోల్ గ్రామ మాజీ ఎంపీటీసీ శ్యామల భర్త గంగారెడ్డి గురు వారం మృతిచెందారు. వారి పార్థివ దేహానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ కాట్పల్లి నగేష్ రెడ్డి నివాళులు అర్పించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయనతోపాటు ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, డీసీసీ జనరల్ సెక్రటరీ గంగారెడ్డి,డీసీసీ జనరల్ సెక్రటరీ పోశెట్టి , మోపాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బున్నే రవి , మాజీ ఎంపీటీసీ సుభాష్ , బాడ్సి గంగారెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరువు కట్టకు బీటలు

- రెండేళ్లకే శిథిల దశకు
- నాణ్యత లోపమే కారణం

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండల కేంద్రంలోని శబరిమాత కుంట చెరువు కట్టకు బీటలు పడ్డాయి. రెండేళ్లకి చెరువు కట్టలకు బీటలు పడడంతో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే చెరువు కట్ట అనతి కాలంలో శిథిలదశి చేరుకుందని మండిపడుతున్నారు.



చెరువుకట్టపై ఏర్పట్ల పగుళ్ల

రూ 2.50 కోట్లతో నిర్మాణం

శబరిమాత కుంట చెరువును గత రెండు సంవత్సరాల క్రితం రూ. 2.50 కోట్లతో నిర్మించారు. చెరువు కట్ట నిర్మాణానికి రూ.2.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఇందులో నుంచి భూ నిర్వాసితులకు రూ.1 కోటి రూపాయలు పరిహారంగా అందించారు. మిగతా రూ. రూ.1.50 కోట్ల నిధులతో చెరువు కట్ట నిర్మించారు. పూర్తిగా నాసిరకంగా నిర్మించడంతోనే చెరువు కట్ట శీతలమవుతుందని స్థానికులు ఆగ్రహం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కట్టకు మరమ్మతులు నిర్వహించాలని కోరుతున్నారు. లేనియెడల కట్ట తెగిపోయే ప్రమాదం ఉంది. లక్షల రూపాయలు ఇచ్చినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం అవుతుంది.

పేదలపై భారాలు...
పెట్టుబడిదారులకు రాయితీలా? :సీపీఐ(ఎం)

- తహసల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న నాయకులు


నవతెలంగాణ-ఆర్మూర్

పాలకులు పేదలపై భారాలు వేస్తూ పెట్టుబడిదారులకు రాయితీలు కల్పిస్తున్నారని సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ అన్నారు. పెరుగుతున్న ధరలను తగ్గించాలని గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తూ సామాన్య పేద ప్రజలపై భారాలు మోపుతుందని అన్నారు. సిలిండర్ ధర 2014లో 400 ఉన్న సిలిండర్ 1200కు పెరిగిందని అన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు రోజురోజు పెరుగుతున్న ప్రభుత్వం వాటిని అదుపు చేయలేక పోతుందని అన్నారు. దేశ సంపదనంతా ఆదానీ అంబా నీలకు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి కూతాడి ఎల్లయ్య, ఏరియా కమిటీ సభ్యులు తోగాటి భూమే శ్వర్, భామనుల రవి, సిద్ధల నాగరాజు, అశోక్, రాజు, చిన్నయ్య, జోహార్ సింగ్ , రమేషు, సాజిద్ ఖాన్, ఆలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇందూరు తిరుమలలో గోకులాష్టమి వేడుకల్లో దిల్ రాజు

నవతెలంగాణ-మోపాల్

నర్సింగ్‌పల్లిలోగల ఇందూరు తిరుమల గోవిందవనమాల క్షేత్ర ఆలయంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లోప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన ధర్మకర్త ఇందూరు అన్నమయ్య నర్సింహారెడ్డి గోపూజ అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో మూడు జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు దిల్ రాజు దంపతులు, బలగం నటుడు మైమ్ మధు, బలగం సినీ నిర్మాత హర్షిత్ రెడ్డి దంపతులు, ఎంపీటీసీ రాములు, సర్పంచ్ సాయిరెడ్డి, రవిందర్ యాదవ్, నర్సారెడ్డి, నరాల సుధాకర్, ప్రసాద్, రాజేశ్వర్, సినీ నటులు రవి, సాయిలు, అశోక్ తదితరులు



వేడుకల్లో పాల్గొన్న దిల్‌రాజు

విద్యార్థినిలపై వేధింపులకు పాల్పడుతున్న
అల్లరి మూకలను అరికట్టాలి : టీజీవిపి

నవతెలంగాణ-ఆర్మూర్

విద్యార్థినిలపై వేధింపులకు పాల్పడుతున్న అల్లరి మూకలను అరికట్టాలి.. అని టీ జీవిపి డిమాండ్ చేసింది... తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి వసతి గృహంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ..ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు అఖిల్ మాట్లాడుతూ ఈ మధ్యన విద్యార్థినిలపైన అమ్మాయిలపైన వేధింపులు ఎక్కువ అయ్యాయని అనేకమంది అమ్మాయిలు వేధింపులు తాళలేక ఆత్మహత్యలకు ఒడిగడుతున్నారని అన్నారు. గోల హనుమాన్ వద్ద క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని స్నేహ తివారి బలవన్మరణం ఇలాంటి వేధింపుల వల్లే జరిగిందని అన్నారు. క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల వద్ద కొంతకాలం క్రితం విద్యార్థినులను ప్రేమపేరుతో వేధిస్తున్న యువకులను అడ్డుకోవడానికి ప్రయత్నించిన ఘటడి విశాల్ అనే యువకుడిని నిందితుడు సోఫియాన్ 30 నుండి 60 మంది యువకులుతో దాడి చేసి తీవ్రంగా గాయాలపాలు చేశాంని అన్నారు. ఆ ఘటనలో స్నేహతివారి వారికి కూడా ఒక బాధితురాలేనని, ఈ సంఘటనపై విద్యార్థి సంఘాలు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, అప్పటి బాధితుడు గటాడి విశాల్ తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి పోలీసులకి ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ పోలీసులు సరైన విచారణ చేపట్టకుండా కేసును గాలికి వదిలేశారని అన్నారు. దాని పర్యవసానమే సోఫియాన్ వేధింపులు తాళలేక స్నేహ తివారి బలవన్మరణం అని అన్నారు. పట్టణాలకు దూరంగా ఉన్నటువంటి ఇంజనీరింగ్ నర్సింగ్ కళాశాలల వద్ద సరైనటువంటి భద్రత కల్పించాలని నిత్యం షీ టీంలు ఉండాలని డిమాండ్ చేశారు. ఇటువంటి పోకిరిలను కఠినంగా శిక్షించి బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహేష్,సుజిత్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు..



మాట్లాడుతున్న టీజీఈపీ నాయకులు

క్షత్రియ పాఠశాలలో సిబిఎస్ఇ శిక్షణ తరగతులు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ గ్రామ శివారులోగల క్షత్రియ పాఠశాలలో సీబీఎస్ఈ, సిఓఈ విజయవాడ సౌజన్యంతో నిర్వహించబడుతున్న కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్'2 రోజుల శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని క్షత్రియ విద్యాసంస్థల కోశాధికారి అల్జాపూర్ గంగాధర్ , కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్ జ్యోతి ప్రజ్వలచేసి గురువారం ప్రారంభించారు. ఈ శిక్షణా తరగతుల మార్గదర్శనం చేసేందుకు సిబిఎస్‌సి రిసోర్స్ పర్సన్స్ అమీర్ ఖాన్, ఏలేశ్వర్ రావు, సనమ్‌కు ఘనస్వాగతం పలికి, సత్కరించారు. క్షత్రియ పాఠశాలల ప్రిన్సిపల్స్ లక్ష్మీనరసింహ స్వామి, అనిల్ వేదికపై కూర్చున్నారు. ఈసందర్భంగా కోశాధికారి అల్జాపూర్ గంగాధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తి నిర్వహణలో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. సెక్రటరి శ్రీ అల్జాపూర్ దేవేందర్ మాట్లాడుతూ జాతీయ విద్య విధానంలో మార్పుల ద్వారా సమాజానికి ఉపయోగపడే విద్యను కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నదని, వక్రీకరించిన చరిత్రను కాకుండ నిజమైన చరిత్రను విద్యార్థులకు అందించాలని కోరారు. స్కూల్ ప్రిన్సిపాల్, శిక్షణ కేంద్రం డైరెక్టర్ లక్ష్మీ నరసింహ స్వామి మాట్లాడుతూ.. ప్రతి ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి అని, ప్రతి రోజు కొత్త విషయాలను తెలుసుకొని విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో క్షత్రియ పాఠశాలల ఉపాధ్యాయులు, సెంట్ ఆన్స్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు తమ అనుభూతులను పంచుకున్నారు. రిసోర్స్ పర్సన్స్ ఆమిర్ ఖాన్, ఎలేశ్వర్ రావు సనమ్ అనేక నూతన పద్ధతులను, ముఖ్యంగా కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ విధానం గురించి చక్కగా వివరించినారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ

నవతెలంగాణ-మోర్తాడ్/ ఏర్గట్ల

మండలం పాలెం, తిమ్మాపూర్ గ్రామాలలో పలువురి లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పట్టాలను గురువారం పంపిణీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో భూమి కొనుగోలు చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయలేని పట్టాలను మంత్రి ప్రశాంత్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో రెండు గ్రామాల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్, ఇండ్ల స్థలాలు ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆలస్యంగా అయినా గత పాలకులు కొనుగోలు చేసిన ప్రదేశంలోనే లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో వినోద్, తాసిల్దార్ సత్యనారాయణ, అబౌట్ మండల ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: మండలకేంద్రంలోని రైతు వేదికలో మంత్రి ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా తాళ్ళ రాంపూర్ లబ్ధిదారులకు 22 మందికి, తడపాకల్ గ్రామానికి చెందిన 31 లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... పట్టాలు పొందిన లబ్ధిదారులకు గృహ లక్ష్మీ కింద ప్రభుత్వం నుండి 3 లక్షల రూపాయలు అందేలా చూస్తానని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం, ఎంపీపీ ఉపేందర్ రెడ్డి,జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్,వైస్ ఎంపీపీ సల్ల లావణ్య, సర్పంచులు పత్తిరెడ్డి ప్రకాష్, భాను ప్రసాద్, ఎంపీటీసీ జక్కని మధుసూదన్, కోఆప్షన్ మెంబర్ అష్రాఫ్, ఏర్గట్ల, తాళ్ళ రాంపూర్ చైర్మన్లు బర్మ చిన్న నర్సయ్య,పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



ఏర్గట్ల:పట్టాలు అందజేస్తున్న మంత్రి



మోర్తాడ్‌లో...

ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేస్తా

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కనక ప్రమోద్ మాదిగను ఎన్నుకున్నట్లు గురువారం ఆయన తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జిల్లా సమావేశంలో మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి శనిగరపు మురళి కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా జక్రాన్‌పల్లి మండలం తొర్లికొండ గ్రామానికి చెందిన కనక ప్రమోద్ మాదిగను ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శులుగా లాసింగారి భూమయ్య మాదిగ, నాగం రాజేష్ మాదిగను, జిల్లా ఉపాధ్యక్షులుగా ఆకారం రమేష్ మాదిగ, గొనేవార్ మారుతి మాదిగ, రొడ్డ ప్రవీణ్ మాదిగను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కనక ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన మంద కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని మాదిగల అందరిని కలుపుకొని ఎమ్మార్పీఎస్‌ను గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, వర్గీకరణ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.



మాట్లాడుతున్న కనక ప్రమోద్ మాదిగ

బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్‌కు సన్మానం

నవతెలంగాణ - ముప్కాల్

ముప్కాల్ పోలీసు స్టేషన్ లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న బావల లింబాద్రి ముప్కాల్ నుంచి కమ్మర్‌పల్లి పోలీసు స్టేషన్ కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా గురువారం పోలీస్ స్టేషన్లో పోలీసులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్ఐ భాస్కరా చారి మాట్లాడుతూ వృత్తి రీత్యా ఏ పదవిలో ఉన్న బదిలీలు సర్వసాధారణమని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై సురేష్, హెడ్ కానిస్టేబుల్ లు అక్తర్ హుస్సేన్, గణపతి, గోపి, మహిళ సిబ్బంది పాల్గొన్నారు..



కానిస్టేబుల్‌ను సన్మానించిన ఎస్ఐ, సిబ్బంది

విద్యార్థికి మృతికి కారణమైన
విశ్వశాంతి విద్యాసంస్థపై బస్సు డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలి

- ఏఐపిఎస్‌యూ జిల్లా కార్యదర్శి జ్వాల

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని నాగారం ప్రాంతంలో చైతన్య పాఠశాలకు చెందిన పీపీ-1 చదువుతు ఆరు సంవత్సరాలు హయతి మృతికి కారణమైన విశ్వశాంతి విద్యాసంస్థపై, బస్సు డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని ఏఐపీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జ్వాల అన్నారు. గురువారం మండల విద్యాశాఖ అధికారి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. బుధవారం సాయంత్రం చిన్నారి బస్సు దిగి ఇంటికి వెళుతున్న సందర్భంలో వెనకనుంచి వస్తున్న విశ్వశాంతి విద్యాసంస్థల బస్సు విద్యార్థిని ఢీ కొట్టిందన్నారు. దీంతో చిన్నారి అక్కడికక్కడనే మృతి చెందిందని తెలిపారు. దీనిపై విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంఈఓ, డీఈవో ఎంక్వయిరీ జరిపి బస్సుకు రిపేర్లు ఉన్న, ఫిట్నెస్ లోపాలున్న లేదా లైసెన్సు లేని డ్రైవర్ గనక వెళ్లినట్లు అయినా కచ్చితంగా ఆ యొక్క స్కూల్ మీద చర్యలు తీసుకోవాలని కోరారు. మరణించినటువంటి విద్యార్థిని కుటుంబానికి 30 లక్షల రూపాయల నష్టపరిహారాన్ని ఇవ్వాలని అన్నారు. డ్రైవర్ పై ఎఫ్ఐఆర్ చేశారని, విద్యాశాఖ నుండి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.

హే కృష్ణా.. కేసీఆర్ మనసు మార్చు

- వంట వార్పుతో నిరసన

నవతెలంగాణ-కంఠేశ్వర్

న్యాయ బద్ధమైన డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నెరవేర్చాల్సిన అవసరం ఉందని బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడ వేటి వినోద్ అన్నారు. గురువారం సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా చౌక్ లో 6 వ రోజు రిలే నిరాహారదీక్ష కార్యక్రమంలో వంట వార్పు తో నిరసన తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కృష్ణ కేసీఆర్ మనసు మార్చి మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని వేడుకున్నారు. బిసిటీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడ వేడి వినోద్, డెమొక్రటిక్ పెడరేషన్ జిల్లా అధ్యక్షులు బాలయ్య, బిసిటీయూ ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణ, డి టి ఎఫ్ అధ్యక్షులు రాజన్న, ఉపాధ్యాయ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వినోద్,బాలయ్య మాట్లాడుతూ.. వనపర్తిలో ముఖ్యమంత్రి మాట ఇచ్చినట్లు అందరిని రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయాలలో, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాలలో అధికారులకు ఇటు ఉపాధ్యాయలకు వారధిగా ఉన్నది సమగ్ర శిక్ష ఉద్యోగులేనని అన్నారు. ప్రభుత్వం బేషరతుగా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారి ప్రసాద్ అంజయ్య విజయ్ సురేందర్ అంబదాస్ రావు భూపేందర్ యూసుఫ్ అలీ బాలరాజ్, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల కట్టడికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

- పోక్సో యాక్ట్, ఎస్సీ ఎస్టీ కేసుల్లో విచారణ వేగవంతం చేసి సకాలంలో చార్జిషీట్ దాఖలు చేయాలి
- 9న జరిగే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలి.
- సమీక్షలో పోలీస్ కమిషనర్ వి. సత్యనారాయణ



మాట్లాడుతున్న సీపీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

సైబర్ ఆధారిత నేరాలను సమర్ధవంతంగా కట్టడి చేసేందుకు ఏర్పాటైన తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా నేరాలకు పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయాలని పోలీస్ కమిషనర్ వి. సత్యనారాయణ అన్నారు. జిల్లా పోలీస్ కమాండ్ కంట్రోల్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో పోలీస్ కమిషనర్ వి. సత్యనారాయణ మాట్లాడుతూ.. హ్యాకింగ్, ఫిషింగ్, సైబర్ భద్రతపై శిక్షణపూర్తి చేసుకొని సిద్ధమైన పోలీస్ అధికారులు సైబర్ మోసగాళ్ల ఆటకట్టించేలా ఈ విభాగం పకడ్బందీగా పనిచేస్తుందని తెలిపారు. సైబర్ నేరాలకు పాల్పడేవారిని గుర్తించడం ఆయా రాష్ట్రాల సహకారంత పట్టుకోవడం, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, టెలికాం ఆపరేటర్ల నోడల్ ఏజెన్సీలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ నేరగాళ్ల కొల్లగొట్టిన డబ్బును స్తంబింప చేయడం, నకిలీ బ్యాంక్ ఖాతాలు, తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఉన్న ఫోన్ నెంబరును గుర్తించి నియంత్రించడం, పలుమార్లు నేరాలకు పాల్పడే అంతరాష్ట్ర, అంతర్జాతీయ నిందితులను గుర్తించి చేధించడం వంటి కీలకమైన పాత్రను సైబర్ సెక్యూరిటీ బ్యూరో విభాగం పోషిస్తుందని తెలిపారు. ఈనెల 9న న్యాయస్థానాల్లో జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో రాజీపడదగిన క్రిమినల్, కేసులతో పాటు భూ తగాదా, చిట్ ఫండ్, రోడ్డు ప్రమాద, ఎక్సైజ్, వివాహ, కుటుంబ తగాదాలతోపాటు ట్రాఫిక్ కేసులకు సంబంధించి డ్రంకన్ డ్రైవ్ మైనర్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ కేసులు, ట్రాఫిక్ ఈ చలాన్ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకునేలా చేసే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాని విజయవంతం చేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికలకు ముందే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే నిర్వహణ సులభతరంగా ఉంటుందన్నారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెకోపోస్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. రాజకీయ ఘర్షణలకు తావులేకుండా నిఘా వ్యవస్థను పటిష్టమైన పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఫోక్సో యాక్ట్, క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్, ఎస్సీ, ఎస్టీ గ్రేప్ కేసుల్లో విచారణ వేగవంతం చేసి చార్జీషీట్ సకాలంలో దాఖాలు చేసేలా పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా నేరాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, రౌడీ షీటర్ల విషయంలో కఠినంగా ఉండాలని సూచించారు. సమావేశంలో అదనపు డిప్యూటీ పోలీస్ కమీషనర్ (లా అండ్ ఆర్డర్) ఎస్. జయ్ రామ్, నిజామాబాద్ , సి.సి.ఆర్.బి, టాస్క్ ఫోర్స్ ఎ.సి.పిలు కిరణ్ కుమార్, రవీంధర్ రెడ్డి, రాజశేఖర్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ శ్రీశైలం, సి.ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రశాంత వాతవరణంలో మిలాద్ ఉన్ నభి నిర్వహించాలి : సీపీ

రాబోయే ఈ మిలాద్ ఉన్ నబీ ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సీపీ సత్యనారాయణ అన్నారు. నేడు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని ముస్లిం మత పెద్దలతో సమావేశం కార్యక్రమం జిల్లా పోలీస్ కమాండ్ కంట్రోల్ హాల్లో లో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ వి. సత్యనారాయణ, సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ... ప్రతీఒక్కరు సంబంధిత పోలీస్ సిబ్బందికి సహకారాం అందించాలని అన్నారు.